# పేదింటి బిడ్డ కావాలా..? పెత్తందారులు కావాలా..?



జైపూర్ : కుందారంలో ప్రభుత్వ బాల్క సుమన్‌కు గొర్రె పిల్ల, గొంగడిని బహూకరిస్తున్న యాదవులు



ఎంపీ వెంకటేశ్ నేతకానితో కలిసి రోడ్ షోలో పాల్గొన్న బాల్క సుమన్

- ప్రజలే నిర్ణయించాలి
- జైపూర్ మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ ప్రచారం
- గ్రామాల్లో మహిళలు బతుకమ్మలు, బోనాలతో ఘనస్వాగతం
- బీఆర్ఎస్ అభ్యర్థి సుమన్ ప్రచారంలో గులాబీమయమైన గ్రామాలు


జైపూర్, నవంబర్ 21: పేదింటి బిడ్డ కావాలా..? సూటుకేసులతో వచ్చి లీడర్లను కొంటున్న పెత్తందారులు కావాలా.? ప్రజలే తేల్చాలని చెన్నూర్ బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ అన్నారు. మంగళవారం ఎంపీ వెంకటేశ్ నేతకానితో కలిసి జైపూర్ మండలంలోని కుందారం, బెజ్జాల, శెట్‌పల్లి, టేకుమట్ల, పెగడపల్లి, గంగిపెల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలకు వచ్చిన సుమన్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. డప్పుచప్పుళ్లు, బతుకమ్మలు, బోనాలతో ఘనస్వాగతం పలికారు. కుందారం, బెజ్జాల, శెట్‌పల్లి, టేకుమట్ల గ్రామాల్లో నిర్వహించిన రోడ్ షోల్లో కాంగ్రెస్ నాయకులపై సుమన్ నిప్పులు చెరిగారు. నాలుగు సంవత్సరాల 11 నెలల కాలం కనపడని కాంగ్రెస్ లీడర్లు సూట్ కేసులతో వచ్చి లీడర్లను కొంటున్నట్లు తెలిపారు. ఐదేళ్ల కాలంలో చెన్నూర్ ప్రజల మోహం కూడని చూడని వివేక్ ఇవాళ ఓట్ల కోసం పని కట్టుకుని సూటుకేసులతో వచ్చినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంలో లబ్ధిపొంది డబ్బులకోసం కాంగ్రెస్‌లో చేరిన దొంగలీడర్ల పన్నాగాన్ని ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఐదు సంవత్సరాల క్రితం చెన్నూరు, ఇప్పటి చెన్నూరును ప్రజలు గమనించాలన్నారు. వేల కోట్ల నిధులు తీసుకువచ్చి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తే సూటు కేసులతో వచ్చి లీడర్లను అగ్రాస్ పాటలో కాంగ్రెస్ నాయకులు కొంటున్నట్లు తెలిపారు. అభివృద్ధి కావాలా..?, పెత్తందారులు కావాలా..? ప్రజలే తేల్వాలని అన్నారు. పది సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నట్లు తెలిపారు. తెలంగాణలో ప్రతి ఇల్లు ఏదో ఒక సంక్షేమపథకం అందుకున్నవారే ఉన్నారని తెలిపారు. ప్రజలు మరోసారి కేసీఆర్‌ను ఆదరిస్తే ప్రతి ఇంటికి నాలుగు వందలకే సిలిండర్, రైతుబంధు ఎకరానికి 16వేలు, పేదమహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద నెలకు 3000 నగదు, కేసీఆర్ ఆరోగ్యరక్ష ద్వారా రూ.15 లక్షల వైద్యంలతో పాటు మరిన్ని పథకాలు అందించనున్నట్లు తెలిపారు. ఆగమాగం కాకుండా కారు గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు. ముందుగా కుందారం గ్రామంలో గల మల్లికార్జునస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పలు గ్రామాల్లో నిర్వహించిన రోడ్‌షోల్లో కాంగ్రెస్ పార్టిల నుంచి వచ్చిన యువకులను కండువాలకు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మేడి సునీత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్మూరి అరవిందరావు, సీనియర్ నాయకులు రిక్కుల మధూకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, ఆర్నె సమ్మయ్య, వైస్ ఎంపీపీ పెద్దపల్లి రమేశ్‌తో పాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భీమారం : బూర్గుపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## గ్రామాల్లో జోరుగా ప్రచారం

భీమారం, నవంబర్ 21 : గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం జోరందుకున్నది. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఉదయం నుంచి రాత్రి వరకు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. తెలంగాణ సర్కార్ చేసిన అభివృద్ధి పనులపై ఇంటింటా తిరిగి వివరిస్తున్నారు. బీఆర్ఎస్ నాయకులు పథకాల గురించి వివరిస్తున్నారు. బాల్క సుమన్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులు. ప్రజలు మోసపోయి గోసపడుతారని ప్రజలకు తెలుపుతున్నారు.



చెన్నూర్ : మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## చెన్నూర్‌లో కొనసాగుతున్న ఇంటింటా బీఆర్ఎస్ ప్రచారం

చెన్నూర్, నవంబర్ 21: చెన్నూర్ పట్టణంలో ఇంటింటా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం సాగుతున్నది. పట్టణంలోని అన్ని వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఇంటింటా ప్రచారం చేశారు. ఒక్కో వార్డులో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రతి గడప గడపకూ వెళ్లి మ్యానిఫెస్టో కరప్రతాలను పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్‌ను భారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు కమ్మల శ్రీనివాస్, వేల్పుల సుధాకర్, రేవెల్లి మహేశ్, జగన్నాథుల శ్రీను, జోడు శంకర్, దోమకొండ అనిల్, తుమ్మ రమేశ్, వేముల శారద, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, జాడి తిరుపతి, నాయిని సతీశ్, ఆరీఫ్, మేడ సురేశ్ రెడ్డి, పెండ్యాల లక్ష్మణ్, వెంకటనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



కోటపల్లి : జనగామ లో ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ తిరుపతి, నాయకులు

## జోరందుకున్న ప్రచారం

కోటపల్లి, నవంబర్ 21 : కోటపల్లి మండలంలో భారత రాష్ట్ర సమితి ప్రచారం జోరందుకుంది మండంలలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. మండలంలోని బొప్పారం నాగంపేట గ్రామాల్లో పీఏసీఎస్ చైర్మన్ పెద్దపోలు సాంబాగౌడ్, షట్‌పల్లి గ్రామంలో బీఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముల్కల్ల శశిపాల్ రెడ్డి, జనగామ గ్రామంలో ఎంపీటీసీ మారిశెట్టి తిరుపతి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన బాల్క సుమన్ కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జెల్ల సతీశ్, ముల్కల్ల ఉమ, ఎంపీటీసీ పుప్పిరెడ్డి మొండక్క, ఉప సర్పంచ్ గోనె మోహన్ రెడ్డి, నాయకులు వేముల రాజం, భూతం కిష్టయ్య, కొడిశెట్టి సంతోష్, చంద్రయ్య, వెంకయ్య, సలీం, పుప్పాల సతీశ్, గట్టు సంతోష్, గట్టు తిరుపతి తదితరులు పాల్గొన్నారు. కొండంపేటలో ఎంపీపీ మంత్రి సురేఖ, వైస్ ఎంపీపీ వాల శ్రీనివాస్ రావు పీఏసీఎస్ చైర్మన్ పెద్దపోలు సాంబాగౌడ్, బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

**మందమర్రిలో...**

మందమర్రి, నవంబర్ 21: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు, యువత విభాగం నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు వార్డుల వారీగా ఇంటింటికీ వెళ్లి చెన్నూర్ ప్రగతి ప్రస్థానం పుస్తకాలను వెంట తీసుకువెళ్లి అందులోని అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పలు వార్డుల్లో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు నృత్యాలు చేస్తూ ర్యాలీగా ప్రచారం చేశారు.

**క్యాతనపల్లిలో..**

రామకృష్ణాపూర్, నవంబర్ 21: క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు కౌన్సిలర్ పారిపెల్లి తిరుపతి ఆధ్వర్యంలో అమ్మాగార్డెన్ ఏరియా, ఆర్‌ఆర్‌నగర్‌లో ప్రచారం చేశారు. నాయకులు దుర్గం శంకర్,దుర్గం వెంకటేశ్, దుర్గం శివకుమార్, కార్యకర్తలు, మహిళలు, సోషల్ మీడియా వారియర్స్ సుమారు 4 వందల మంది పాల్గొన్నారు

**సన్నాయి మేళంతో ప్రచారం..**

2వ వార్డు కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ ఆధ్వర్యంలో డా. బీ.ఆర్ అంబేద్కర్ అంగడి బజార్ సంత నుంచి రామాలయం చౌరస్తాలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వరకు వార్డు ప్రజలతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ ప్రచార ర్యాలీని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, పట్టణ ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య, ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. సన్నాయి మేళంతో వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేముల వెంకటేశం, ఓసీఎం సతీశ్, గుడికందుల మల్లయ్య, సిద్దెంకి రవి, నరేశ్, రేణికుంట్ల పోశం, రవి పిట్టల స్వరూప పాల్గొన్నారు.



రామకృష్ణాపూర్ : 2వ వార్డులో సన్నాయి మేళంతో ప్రచారం..

## ఐటీ దాడులతో బీఆర్ఎస్‌కు సంబంధం లేదు

- తప్పు చేయనప్పుడు కాంగ్రెస్ నాయకులు ఎందుకు భయపడుతున్నారు ?
- చెన్నూర్ పట్టణ అధ్యక్షుడు రేవెల్లి మహేశ్



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

చెన్నూర్, నవంబర్ 21: చెన్నూర్ కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ ఇంటిపై జరుగుతున్న ఐటీ దాడులతో బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని మున్సిపాలిటీ కౌన్సిలర్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా చెన్నూర్ పట్టణ అధ్యక్షుడు రేవెల్లి మహేశ్ అన్నారు. చెన్నూర్‌లో మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పలు చోట్ల నల కుబేరులపై ఏవిధంగా నైతే ఐటీ దాడులు జరుగుతున్నాయో, అదే విధంగా చెన్నూర్ కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ ఇంటిపై కూడా ఐటీ దాడులు జరిగాయని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ ఇంటిపై తమ నాయకుడు, బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ ఐటీ దాడులు చేయించారనే కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. వివేక్ మొన్నటి వరకు బీజేపీ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఉన్నాడని, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని కాదని, వారికి చెప్ప కుండా పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో వంద కోట్లకు డీల్ చేసుకొని కాంగ్రెస్‌లో చేరారని ఆరోపించారు. వివేక్ చెన్నూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే టికిట్ పొంది, తన కొడుకు వంశీకి పెద్దపల్లి ఎంపీ టికెట్ ఖరారు చేసుకున్నాడని ఆరోపించారు. దీంతో బీజేపీ పెద్దలు పీఎం నరేంద్రమోడి, కేంద్ర మంత్రి అమిత్‌షాలు వివేక్‌పై కోపంతో ఐటీ దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. ఐటీ అనే శాఖ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంటుందని కావున ప్రజలు గమనించాలని కోరారు. వివేక్‌పై జరిగిన ఐటీ దాడులతో రాష్ట్ర ప్రభుత్వానికి గాని, బీఆర్ఎస్ పార్టీకి కాని, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్‌కు కాని ఎలాంటి సంబంధం లేదని ఆయన తెలిపారు. మా బీఆర్ఎస్ నాయకులుపై కూడా ఎన్నో మార్లు ఐటీ దాడులు జరిగాయని తెలిపారు. మీది అక్రమ సంపాదన కానప్పుడు ఐటీ దాడులకు ఎందుకు భయపడుతున్నావని వివేక్‌ను ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసే ఆరోపణలను నమ్మవద్దని ప్రజలను కోరారు. గతంలో ఏ నాయకుడు చేయని విధంగా తమ నాయకుడు బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో వందల కోట్ల రూపాయలు తీసుకువచ్చి వచ్చి చెన్నూర్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఆయన వివరించారు. తాము చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు కండ్ల ముందే కనబడుతున్నాయని వివరించారు. కావున చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాయిని సతీశ్, తాడికొండ సురేశ్, గడిపెల్లి సంతోష్ పాల్గొన్నారు.

## దుగ్నెపల్లిలో కాంగ్రెస్ ఖాళీ

- బీఆర్ఎస్‌లోకి సీనియర్ నాయకులు, కార్యకర్తలు



బీఆర్ఎస్‌లో చేరిన దుగ్నెపల్లి యువకులతో బాల్క సుమన్

చెన్నూర్ రూరల్, నవంబర్ 21: దుగ్నెపల్లి గ్రామంలో జడ్పీటీసీ మోతె తిరుపతి ఆధ్వర్యంలో సుమారుగా 100 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. సీనియర్ నాయకులతో పాటు యువకులకు ప్రభుత్వ విప్ బాల్క సుమన్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో ఉన్న నాయకులకు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని, నాయకులను గుర్తించడం లేదని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బాల్క సుమన్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. దీంతో దుగ్నెపల్లిలో కాంగ్రెస్ ఖాళీ అవుతున్నట్లు జడ్పీటీసీ తిరుపతి అన్నారు. బాల్క సుమన్ గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు రత్న సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.